జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన
రాష్ట్రాన్ని కల్తీ రాజ్యంగా మార్చింది.
కోవిడ్ మందులు, మద్యం, ఇసుక,
విద్య వ్యవస్థ అన్నింటిలోనూ కల్తీ
చేశారు. చివరకు తిరుమల లడ్డూ
నెయ్యి కల్తీతో ప్రజల విశ్వాసాన్ని
దెబ్బతీశారు.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 10.02.2026

INK OF TRUTH


# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 294 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00




## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి



- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా పాలన
- కాలం చెల్లిన చట్టాలను మార్చుకుందాం
- సంక్షేమంతోనే అసమానతలు తగ్గుతాయి
- గత ప్రభుత్వంలో హెలిప్యాడ్ కోసం భూమి ఇవ్వలేదని 22ఏలో పెట్టేశారు
- ప్రపంచంతో పోటీ పడాలంటే... ప్రపంచస్థాయి ప్రమాణాలు ఉండాల్సిందే
- టెక్నాలజీతో అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికలు
- సమిష్టి కృషితో లాభాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట్
- మంత్రుల, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్టుగా భావించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని... వాటిని నిబద్ధతతో క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై చర్చించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఇక రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెల వారీగా సమీక్షించుకోవాలి, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలి. ప్రతీ నెలా 2 సార్లు కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇస్తున్నాం. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంఛార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో పనులు జరిగేలా చూడాలి. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలి. ప్రతీ మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి... పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. ఇలా ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవడంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏమేరకు చేరుకున్నామన్నదానిపై స్పష్టతతో ఉంటున్నాం. గడచిన 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. మిగతా 2లో...

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకూడదు... ముందస్తు చర్యలు తీసుకోండి



- హాస్టల్ విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తే కలెక్టర్లు, మంత్రులదే బాధ్యత
- నార్మల్ డెలివరీలు పెరిగేలా అవగాహన కల్పించండి
- త్వరలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ
- గత పాలకుల తప్పిదాల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నాం
- క్షేత్ర స్థాయిలో పర్యటించి... పాలసీల అమలు పరిశీలించండి
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** వేసవి కాలం రానున్న నేపథ్యంలో నీటి ఎద్దడి అనేది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇప్పటి నుంచే సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవడంతోపాటు... పశువుల దాణాకూ సమస్యలు రాకూడదని సీఎం చెప్పారు. మరోవైపు ప్రజాసమస్యలు-పాలనా తీరు తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పాలసీల అమలు క్షేత్ర స్థాయిలో ఎలా ఉందనే దానిని ప్రత్యక్షంగా చూడాలన్నారు. పైస్థాయిలో ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా... క్షేత్ర స్థాయిలో పాలసీలు సమర్ధవంతంగా అమలు కానప్పుడు ఆశించిన ఫలితాలు మిగతా 2లో...

## పాఠశాలలో రికార్డింగ్ డ్యాన్స్... కఠిన చర్యలకు మంత్రి లోకేష్ ఆదేశం



- నీలకంఠపురం ఆశ్రమ పాఠశాల ఘటనపై మంత్రి లోకేష్ ఆగ్రహం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** మన్యం జిల్లా నీలకంఠపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో రికార్డింగ్ డ్యాన్స్‌ల వ్యవహారం వెలుగులోకి రావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. డిప్యూటీ వార్డెన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయించారని వచ్చిన ఆరోపణలతో పాటు, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. 2లో...

## ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి



- రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించి ముందుకు వెళ్తున్నాం
- నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో అలసత్వం వద్దు
- క్షేత్ర స్థాయిలో ఇంకా కొన్ని లోపాలు కనిపిస్తున్నాయి
- ఉదాసీనత వీడండి.. పారదర్శకతే మా విధానం
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 'కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు నిబద్ధతతో పని చేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అనుభవం మార్గదర్శకాలుగా ముందుకు వెళ్తున్నాం. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉంద'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నాలుగు గోడల మధ్య మంత్రులు, ఉన్నతాధికారులు తీసుకునే ప్రజోపయోగ నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అర్థవంతంగా అందాలంటే మిగతా 2లో...


## విద్యుత్ ఛార్జీల భారం పడనివ్వం.. ప్రజలకే ట్రూ డౌన్ ఫలితాలు

- ఆర్టీసీలో 1,000 ఈవీ బస్సుల కొనుగోలు
- కీలక శాఖల్లో నిబంధనలు సరళతరంపై దృష్టి పెట్టండి
- పన్నుల వసూళ్లు తగ్గకూడదు... వ్యాపారులను వేధించకూడదు
- కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ట్రూ డౌన్ ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ కొనుగోలు భారాన్ని కూడా తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయంలో ఏఐ సాంకేతికత, విద్యుత్, విత్తన నిర్వహణ, డ్రోన్లు, యాంత్రీకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ పాలసీలు, పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, మెరుగైన ధరలు లభించేందుకు ఉన్న అవకాశాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉండాలి. గ్లోబల్ మార్కెట్ ఉండే పంటలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. రాయలసీమను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు పెట్టుబడులపైనా దృష్టి పెట్టాలి. ప్రస్తుతం రాయలసీమ నుంచే 220 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది... త్వరలోనే 400 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటాం. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకూ 4 లేన్ రైల్వే లైన్ వస్తోంది... స్పీడ్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారమవుతుంది. నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలి. పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా చేపట్టాలి. రూ.3.90కే విద్యుత్ కొనుగోలు ధర తగ్గేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 2లో...

## 'సర్' ప్రక్రియ కొనసాగాల్సిందే



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** బెంగాల్‌లో నిర్వహిస్తోన్న 'సర్' కసరత్తును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సర్ ప్రక్రియలో ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే తాము కల్పించుకుంటామని పేర్కొంది. అంతేకానీ సర్ ప్రక్రియలో అడ్డంకులు కల్పించే ప్రయత్నాలు చేయవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. మిగతా 2లో...

## 'పిఎం ఇ-బస్ సేవ' పథకం కింద ఏపీకి తొలి విడతలో 750 ఇ-బస్‌లు


- కేంద్ర ప్రభుత్వానికి ఏపీ బీజేపీ కృతజ్ఞతలు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** 'పిఎం ఇ-బస్ సేవ' పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి విడతలో 750 ఎలక్ట్రిక్ బస్‌లను మంజూరు చేసినట్లు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజలకు మెరుగైన, పర్యావరణ హితమైన ప్రజా రవాణా సౌకర్యాలు అందించేందుకు కీలక ముందడుగని ఆయన పేర్కొన్నారు.

ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలు, మున్సిపాలిటీలు, నగర ప్రాంతాల్లో ఆధునిక ఈ-బస్ సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించి, మిగతా 3లో...

## ఏపీఎస్ ఆర్టీసీ సేవలపై సీఎం చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో ఏపీఎస్ ఆర్టీసీ పని తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించే "స్త్రీ శక్తి" పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి ఉచిత బస్సు ప్రయాణంపై వస్తున్న స్పందన ఎంతో అనుకూలంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఇదే విధంగా ఆర్టీసీ కొనసాగాలని సూచించారు. ఈ విషయాలను అమరావతిలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వెల్లడించారు. మిగతా 3లో...



## మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

- నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు 45 రోజుల శిక్షణ
- మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలను

## మంత్రులు, కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- వేసవిలో నీటి ఎద్దడి ఉండకూడదు... ముందస్తు చర్యలు తీసుకోవాలి
- హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తే కలెక్టర్లు, మంత్రులదే బాధ్యత
- పోషకాహారం పెంచేలా పాఠశాలలు, అంగన్వాడీల్లో మధ్యాహ్న భోజనం
- త్వరలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలి
- గత పాలకుల తప్పిదాల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నాం
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబు

3 లో



## అన్ని మీకే తెలుసనుకుంటున్నారా...కలెక్టర్లకు సీఎం క్లాస్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు క్లాస్ తీసుకున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి సెక్రటేరియట్‌లో ఆయన అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, అధికారుల సమావేశం నిర్వహించారు. కొందరు కొత్తగా వచ్చిన అధికారుల పట్ల ప్రజల నుంచి అందిన ఫీడ్ బ్యాక్‌ను ఉద్దేశించి సీరియస్ అయ్యారు. ఐఏఎస్ అయిపోయామని, అన్ని తమకే తెలుసని అనుకోవద్దని చెప్పారు. ప్రతి నిత్యం నేర్చుకుంటూనే ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని చెప్పారు. మిగతా 3లో...



## ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి



(మొదటి పేజీ తరువాయి)

అంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, శాఖల కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడటం లేదు. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయి విలువైనదే. పెట్టే ఖర్చు, దానివల్ల అందే ప్రయోజనం ప్రజలకు ఉపయోగపడేలా క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలి. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.

**రూ.వేల కోట్ల పనులను మొదలుపెట్టాం** : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పన మీద దృష్టిపెట్టాం. దీనిలో భాగంగా మొదటి విడత పల్లె పండుగ కార్యక్రమం కింద రూ.2,500 కోట్లు, పల్లె పండుగ 2.0 కింద రూ.5,700 కోట్లు ఖర్చు చేశాం. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాలను మెరుగుపర్చే కార్యక్రమం 'అడవి తల్లి బాట' పథకం కింద రూ.1005 కోట్లను వెచ్చించాం. దీంతోపాటు సాస్కీ నిధులు రూ.2,123 వేల కోట్లతో నియోజక వర్గాల్లో ప్రాధాన్యతను బట్టి పనులు చేస్తున్నాం. మొత్తంగా రూ.11,328 కోట్లతో చేస్తున్న పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.28 వేల కోట్ల పనులకు అనుమతులు లభిస్తే, దానిలో రూ.10 వేల కోట్ల పనులను ప్రారంభించాం. ఇక అటవీ శాఖ పరిధిలో రూ.200 కోట్లతో నగరవనాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా అనేక పనులను పారదర్శకంగా క్రమపద్ధతిలో, ప్రాధాన్యతలను అనసరించి చేస్తున్నాం.

**నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలి** : అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులతో పనులను క్రమపద్ధతిలో చేస్తున్నాం. మొదలుపెట్టిన పనులను ఓ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి. నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయడం అవసరం. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం అప్పగించిన పనిని నిబద్ధతతో నిజాయతీగా పూర్తి చేయండి.

ప్రభుత్వ నిర్ణయాల అమలు, పనులు జరుగుతున్న తీరు విషయంలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే కొన్ని లోపాలు కనిపిస్తున్నాయి. దీనిని అధిగమించాలి. ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనుల పూర్తి విషయంలో దిశానిర్దేశం చేయాలి. నిర్ణయాలను అమలు చేసే బృహత్తర బాధ్యతలు క్షేత్రస్థాయి సిబ్బంది మీదనే ఉన్నాయి. దాన్ని సరైన రీతితో నిర్వర్తించండి. ప్రభుత్వం మీకు తగిన విధంగా సహకరిస్తుంది" అన్నారు.

## పాఠశాలలో రికార్డింగ్ డ్యాన్స్... కఠిన చర్యలకు మంత్రి లోకేష్ ఆదేశం



(మొదటి పేజీ తరువాయి)

చిన్నారుల ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని నెటిజన్లు మండిపడగా, ఈ ఘటనపై మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు. దీనికి బాధ్యులైన వారిపై ఎలాంటి సడలింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి పాఠశాల డిప్యూటీ వార్డెన్ చంద్రమోహన్‌ను ఐటీడీఏ అధికారులు సస్పెండ్ చేశారు. మంత్రి ఆగ్రహం నేపథ్యంలో ఇతర ఉపాధ్యాయులు, సిబ్బందిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

ఇదిలా ఉండగా, ఇటీవల సంక్రాంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రికార్డింగ్ డ్యాన్స్‌ల కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రభుత్వంపై, అధికారులపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు చిన్నపిల్లలు చదువుకునే పాఠశాలలో కూడా ఇలాంటి ఘటన జరగడంతో ప్రతిపక్షాల విమర్శలు తారాస్థాయికి చేరాయి.

## 'సర్' ప్రక్రియ కొనసాగాల్సిందే



(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్) కోసం 300మంది అధికారులను కేటాయించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని కోరితే..80 మంది గ్రేడ్-2 స్థాయి అధికారులనే కేటాయించిందని న్యాయస్థానానికి ఈసీ తెలియజేసింది.

మరోవైపు ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని బెంగాల్ ప్రభుత్వం పేర్కొంది. ఇంటి పేర్లలో అక్షరదోషాలు, వివాహం తర్వాత మహిళల చిరునామాలలో మార్పు వంటి చిన్న లోపాలను సాకుగా చూపి.. ఓట్లు తొలగిస్తున్నారని ధర్మాసనానికి తెలిపింది. దీనివల్ల 1.36 కోట్ల మంది ఓటర్లు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. తమ స్థానికతను నిరూపించుకోవడానికి ఓటర్లకు ఈసీ ఒక్క అవకాశమూ ఇవ్వలేదని బెంగాల్ సర్కార్ న్యాయస్థానానికి తెలియజేసింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ రాష్ట్రంలో ఓటర్ల దరఖాస్తులు పూర్తి చేయడానికి, డేటాను ఖరారు చేయడానికి గడువును ఒక వారం పొడిగిస్తున్నట్లు వెల్లడించింది.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో వేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మొబిలిటి పెరిగింది... 4.29 కోట్ల మేర ఉచిత ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయి. ప్రస్తుతం ఉన్న బస్సులతోనే ఆక్యుపెన్సీ పెరిగింది. అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం. రాయలసీమలో హార్టి కల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం. రైతు ఆత్మహత్యలనేవి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం... ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే... వాటిని అధ్యయనం చేసి రైతులను ఆదుకుంటున్నాం. దీపం 2.0 ద్వారా 4 విడతల్లో 3.64 కోట్ల గ్యాస్ సిలెండర్లు ఇప్పటి వరకూ ఇచ్చాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరికాదు... పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.



**వివాదాలు సృష్టించారు... 22ఏలో పెట్టేశారు:** "రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాం. పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం రద్దు చేసింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా డ్రైవర్లకు మేలు చేస్తున్నాం. రూ.1,100 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా రైతులను ఆదుకుంటున్నాం. ధాన్యం కొనుగోళ్లకు కూడా రూ.10 వేల కోట్ల మేర 48 గంటల్లోనే చెల్లింపులు చేశాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇస్తున్నాం. తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఓ ప్రైవేటు భూమిని అక్రమంగా 22 ఏలో పెట్టేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఈ తరహాలో అధికారం దుర్వినియోగం చేశారు. ఇది ఒక్క తాడేపల్లిలోనే కాదు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకుంది. భూవివాదాలు లేకుండా... పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. క్వాంటం వ్యాలీకి ఇటీవలే శంకుస్థాపన చేసి అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా మారుస్తున్నాం. విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైంది. విద్యుత్ రంగంలో ట్రూ అప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5757 మంది కానిస్టేబుళ్ల నియామకం కూడా పూర్తి చేశాం... వారి స్టైఫండ్ రూ.4500 నుంచి రూ రూ.12,500కు పెంచాం. మార్చిలోగా రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**రూ.4వేల కోట్లతో రహదారులు కళ కళ** : "రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేశాం..మరో రూ.3 వేల కోట్లు ఖర్చు చేసి రోడ్లను నిర్మిస్తున్నాం. పల్లె పండుగ ద్వారా రూ.4 వేల కోట్లు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జీ రామ్ జీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు పెడుతున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని గతంలో అస్తవ్యస్తం చేశారు. దాన్ని సరిదిద్ది రూ.25 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నాం, స్కూల్ కిట్లు పంపిణీ చేశాం. ఈసారి 9.88 గ్రోత్ రేట్ సాధించాం. త్వరలోనే డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలి. తలసరి ఆదాయం పెరిగేలా నిర్దుష్టమైన ప్రమాణాలను పెట్టుకున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ కేర్ నిర్వహించాలని నిర్ణయించాం. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రూ.440 కోట్లతో కట్టిన డయాఫ్రమ్ వాల్ ను గత పాలకులు ధ్వంసం చేశారు. ఇప్పుడు అదనంగా రూ.1000 కోట్ల మేర దాని నిర్మాణానికి ఖర్చు అవుతోంది. అమరావతి రాజధానిని శ్మశానమని, ఎడారని అన్నారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా మారుస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందించటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో పడింది. అంతా టీమ్ స్పిరిట్ తో పని చేయాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పాలనలో రావాలని అందరినీ కోరుతున్నాను. అవుట్ డేటెడ్, అవసరం లేని చట్టాలను సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. మెరుగైన ఫలితాలు సాధించడానికి లక్ష్యాలు నిర్దేశించుకుని అంతా కలిసి పని చేద్దాం. 2026-27లో అనుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలి."

**ఉదాసీనత వీడి పని చేయాలి: ఉప ముఖ్యమంత్రి** : రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుంటున్నట్టు చెప్పారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల విలువైన పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. ఇవన్నీ ప్రజలకు అందుబాటులోకి రావాలని... ఈ సేవలన్నీ ప్రజలకు చేరేలా అధికారులు పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని వెల్లడించారు. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలని... దీనిని అధిగమించేలా మన కార్యచరణ ఉండాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ గ్యాప్స్ సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకూడదు... ముందస్తు చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

రావని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ వర్గాల ప్రజలతో అధికారులు తరుచూ మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు సార్లు పరిశీలన చేసుకోవాలి. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి... వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాలన్నీ రీషెడ్యూలు చేస్తున్నాం. గత పాలనలో పాలకులు 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు. జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టాం... సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. కొన్ని జిల్లాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోంది. భవిష్యత్తులో ఆ జిల్లాలు మరింత వృద్ధిలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు ఉత్పత్తికి



అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు కశ్మీర్లో మాత్రమే కుంకుమ పువ్వు ఉత్పత్తి జరుగుతోంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా ఏలూరు సమీపంలో కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుంది. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాం.. ఇది మరింతగా పెరగాలి." అని సీఎం చంద్రబాబు వివరించారు.

**జూలై కల్లా 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్** : "సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలి. 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్ చేపట్టాలి. 12వ తరగతి వరకూ ఉన్న 70 లక్షల మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ కూడా తయారు చేయాలి. కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, ఎదుగుదలను నమోదు చేయాలి. పౌష్టికాహారం అందించటంతో సహా అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. అవిశ, మునగ, రకరకాల ఆకు కూరల్లో పౌష్టికాహారం లభిస్తుంది. వాటిని ఆహారంగా తీసుకోవడం మానేయడం వల్లనే సమస్యలు వస్తున్నాయి. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లలో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి. ఇక గర్భిణీల విషయంలో నార్మల్ డెలివరీలు పెరిగేలా చూడాలి... సిజేరియన్లు తగ్గాలి. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్రమైన కార్డు జారీ చేస్తాం. మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయింది. యూరోప్‌లోని దాదాపు 20 దేశాల్లో ఈ సమస్య ఉంది. అక్కడ సామాజిక వేడుకలే లేవు." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఒత్తిడి లేని విద్యాబోధనే లక్ష్యంగా...** : "పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు చేయాలి. పరీక్షలు అంటే ఎలాంటి ఒత్తిడి లేని విధంగా ఈ కార్యాచరణ ఉండాలి. ఒత్తిడి కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోడానికి వీల్లేదు. ఒత్తిడి లేని విద్యా విధానంతోనే కొత్త ఆలోచనలు వస్తాయి... సరికొత్త ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుంది. వయోజన విద్యలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా డ్వాక్రా మహిళల సహకారం తీసుకోవాలి. కేంద్రం అమలు చేస్తున్న కర్మయోగి పథకంలో ఏపీకి చెందిన వారే అగ్రస్థానంలో ఉన్నారు. సామాజిక బాధ్యత కింద ప్రైవేటు సంస్థలు యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంపై దృష్టి పెట్టాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా స్కిల్లింగ్ తో పాటు ఉద్యోగాలు ఏ మేరకు వస్తున్నాయనే అంశాన్నీ పర్యవేక్షించాలి. రాష్ట్రంలో 38,608 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయి. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల దగ్గర నీటి నిల్వలకు అనుగుణంగా ప్రణాళికలు చేయాలి. చెరువులు, కాల్వలు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలి. దీంతో పాటు డీసిల్టింగ్, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్‌లను తవ్వాలి, నిల్వలు పెరిగేలా చూడాలి ప్రస్తుతం 7.34 భూగర్భజలాలు ఉన్నాయి. నీటి బ్యాంకు తరహాలో భూగర్భ జలాలు వినియోగం జరగాలి. వాటిని సద్వినియోగం చేసుకుంటేనే మెరుగైన ఫలితాలు సాధించగలం." అని సీఎం వివరించారు.


**జీ రామ్ జీ పనులపై కార్యాచరణ సిద్ధం చేయాలి** : "పారిశ్రామిక కాలుష్యం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలి. సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందాలి. ఆశ్రమ హాస్టల్‌లో కలుషితమైన నీరు కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైన పరిస్థితి ఎదురైంది. ఈ తరహా ఘటనలు ఇక రాష్ట్రంలో ఉత్పన్నం కాకూడదు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే... దానికి సంబంధిత జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మంత్రులదే బాధ్యత. పంచాయితీరాజ్ రోడ్లు, నీటి సంరక్షణా చర్యలు, గోకులం షెడ్లు, మేజిక్ డ్రెయిన్లు చేపట్టాలి."అని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల భారం పడనివ్వం... ప్రజలకే ట్రూ డౌన్ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో కనీసం వెయ్యి బస్సులను ఈవీగా మార్చాల్సిన అవసరం ఉంది. కుప్పంలో ఇటీవల ఓ 5 వేల పైచిలుకు ఇ-సైకిళ్లు పంపిణీ చేశాం... ఈ తరహా విధానాల వల్ల వేగంగా ట్రాన్సిషన్ జరుగుతుంది. గతంలో ఏపీలో నీరు, విద్యుత్ విషయంలో లోటు ఉండేది. ఇప్పుడు మిగులు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక మీటరు వరకు భూగర్భ జలాలను పెంచటం ద్వారా దాదాపు రూ.4 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నిబంధనలు తగ్గాలి... పాలన సులభం కావాలి:** "చిన్న రైస్ మిల్లు పెట్టడానికి 30కు పైగా అనుమతులు కావాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితి పోవాలి. చిన్నపాటి వ్యాపారం ప్రారంభించడానికి 30 చోట్లకు తిరగడం కష్టసాధ్యమైన అంశం. మరోవైపు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం... వివిధ కీలక శాఖల్లో నిబంధనలను సరళతరం చేయాలి. అగ్నిమాపక, పురపాలక, అటవీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా వేర్వేరు శాఖల్లో నిబంధనలను మరింత సడలించాలి. నిర్దేశిత కాలపరిమితి ముగిసిన తర్వాత చట్టాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. సంస్కరణల్లో ముందుండాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఎలాంటి ఆటంకమూ రాకూడదు. శాండ్, మైన్ తదితర అంశాల్లో నిబంధనలు సులభంగా ఉండాలి... సింగిల్ విండో విధానం అనుసరించాలి. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ కూడా



రానీయకుండా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారులు నుంచి ఇబ్బందులు వస్తున్నాయనే ఫిర్యాదులు ఇంకా వస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మెటిరీయల్ సరఫరాకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలను అందుబాటులోకి తేవాలి. వీటి గురించి చాలా కాలంగా మాట్లాడుతున్నాం... దేవదాయం వంటి శాఖలు ఇంకా గాడిలో పడాల్సి ఉంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా పనులు పూర్తి చేసుకోగలిగేలా చేయడమే సుపరిపాలన. ఆ దిశగా అందరూ కృషి చేయాలి.. అందరూ భాగస్వాములు కావాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**కేంద్ర నిధులు మురిగిపోతే అధికారులనే బాధ్యులుగా చేస్తాం:** "ప్రొడెక్ట్ పర్ఫెక్షన్‌పై దృష్టి పెట్టాలి... నాణ్యమైన ఉత్పత్తులు వస్తేనే ఎక్కువ మార్కెట్ సాధ్యం అవుతుంది. స్వయం సహాయ సంఘాలకు కూడా స్వయం అనే పేరిట బ్రాండ్ రూపొందించాం. ఈ బ్రాండ్ ద్వారా వారు తయారు చేసిన ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండింగ్ రావాలి. ఉత్పత్తుల నాణ్యతతో పాటు బ్రాండ్ ఇమేజ్ ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. నగర ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణం కోసం అవసరమైన మేరకు భూసేకరణ చేపట్టాలి... దీనికి అవసరమైన నిధులను పీసీబీ సమకూరుస్తుంది. రూ.300 కోట్ల వ్యయంతో ఎస్టీపీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో లెగసీ వేస్ట్‌ను వేగంగా క్లియర్ చేయాలి. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యంగా ప్రణాళికలు చేయాలి. ఉగాది నుంచి పాఠశాలల్లో గ్రీన్ కవర్ కోసం దేశీయ వృక్ష జాతుల పెంపకంపై కార్యాచరణ రూపొందించాలి. గ్రీన్ కవర్ పెంచే విషయంలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. తీర ప్రాంతంలో కోత నివారణకు ఉప ముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టు అభినందనీయం. తీర ప్రాంతంలో ఆర్కిడ్స్ సాగు ద్వారా రైతులకు ఆదాయం, కోత నివారణ సాధ్యం అవుతుంది. పన్నులను పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలి... అలాగని వ్యాపారులను వేధించి వసూలు చేయవద్దు... రాష్ట్ర ఖజానాకు నష్టం రాకూడదు. రిజిస్ట్రేషన్ విభాగంలో ఈ ఏడాది రూ.9,103 కోట్లతో 27 శాతం మేర వృద్ధి నమోదైంది. ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, పురపాలక శాఖ ఇలా విభాగాలు అన్నీ సమర్థంగా పని చేయాలి. అటవీ శాఖ దగ్గర ఉన్న ఎర్ర చందనం విక్రయించి ఆదాయం ఆర్జించాల్సిన అవసరం ఉంది. ఎర్ర చందనం విక్రయం ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశాం. ప్రభుత్వ శాఖలన్నీ కేంద్ర పథకాల ద్వారా వచ్చిన నిధుల్ని తక్షణం ఖర్చు చేయాలి. అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల విషయంలో జిల్లా కలెక్టర్లు తక్షణం కేవైసీ చేపట్టాలి. 1,04,727 పీడీ ఖాతాల్లో ఉన్న అన్ క్లైమ్డ్ డిపాజిట్ల విలువ రూ.148 కోట్లుగా ఉన్నాయి... వీటిని జిల్లా కలెక్టర్లు వినియోగించుకోవచ్చు. 1,04,727 పీడీ ఖాతాలకు కేవైసీ సమర్పించాల్సి ఉండగా... రూ.34 కోట్ల అన్ క్లైమ్డ్ డిపాజిట్లకు చెందిన కేవలం 7,742 ఖాతాలకు మాత్రమే జిల్లా కలెక్టర్లు కేవైసీ చేయించారు. సంస్కరణల ప్రాతిపదికన సాస్కీ కింద ప్రాజెక్టుల నిధులు త్వరితగతిన వచ్చేలా చూడాలి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రానికి రూ.26,021 కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

### అన్ని మీకే తెలుసనుకుంటున్నారా...

# కలెక్టర్లకు సీఎం క్లాస్



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంచార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలని చెప్పారు. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నీట్, ఈఏపీ సెట్ ల పోటీ పరీక్షల్లో ఉన్నతమైన మార్కులను సాధించి, మంచిర్యాంకులతో వైద్య, ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్ ( యూజీ కోర్సులు) కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు వీలుగా మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో 45 రోజుల పాటు అందించడం జరుగుతుందన్నారు.నీట్, ఈఏపీ సెట్ ల శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధనా తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సీఈడీఎం వెబ్ సైట్: www.apcedmmwd.org లేదా విజయవాడ సీఈడీఎం కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అలాగే cedmap2017@gmail.com, ఫోన్ నెంబర్:0866-2970567, మొబైల్ నెంబర్ :73867 89966 సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు.

## 'పిఎం ఇ-బస్ సేవ' పథకం కింద ఏపీకి తొలి విడతలో 750 ఇ-బస్‌లు



(మొదటి పేజీ తరువాయి)

ఇంధన వ్యయాన్ని ఆదా చేయడమే కాకుండా, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా హరిత రవాణా విధానాలను ప్రోత్సహిస్తూ, రాష్ట్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని వల్లూరు జయప్రకాష్ నారాయణ కొనియాడారు. ఈ-బస్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా రవాణా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మంజూరుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ బీజేపీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాధవ్ పేర్కొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ సేవలపై సీఎం చంద్రబాబు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీకి సీఎం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో సీఎం ఆర్టీసీ పనితీరును ప్రశంసిస్తూ, ఈ సేవలు మహిళల సాధికారతకు బలమవుతున్నాయని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రశంసలతో తమపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. "స్త్రీ శక్తి" పథకాన్ని భారం గా కాకుండా బాధ్యతగా స్వీకరించి, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు.

## భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్) :** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జరగనున్న మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాల ఏర్పాట్లపై కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని, తిరుణాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

తిరుణాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని చీఫ్ విప్ గారు సూచించారు. తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, మరియు భద్రతా పరమైన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు, కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మంత్రులు, కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పాలసీల అమలు క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందోననే అంశంపై ప్రత్యక్షంగా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పైస్థాయిలో ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా... క్షేత్ర స్థాయిలో పాలసీలు అమలుకానప్పుడు ఫలితం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. వారి వారి శాఖల పనితీరు ఎలా ఉందన్న అంశంపై పరిశీలించడానికి తరుచూ ఫీల్డ్ విజిట్స్ చేపట్టాలని సీఎం సూచించారు. వివిధ వర్గాల ప్రజలతో అధికారులు తరుచూ మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసుకోవాలి. పీ4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి... వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నాం. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు. జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టాం... సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న కొన్ని జిల్లాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోంది. అలాగే భవిష్యత్తులో ఆ జిల్లాలు లైమ్ లైట్లోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు ఉత్పత్తికి అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటి వరకు కశ్మీర్ లో మాత్రమే కుంకుమ పువ్వు ఉత్పత్తి జరుగుతోంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా ఏలూరు సమీపంలో కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుంది. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్ ప్రమోట్ చేస్తున్నాం.. ఇది మరింతగా పెరగాలి"అని సీఎం చంద్రబాబు వివరించారు.

**నార్మల్ డెలివరీలు పెరిగేలా అవగాహన కల్పించండి :** "సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలి. 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్ చేపట్టాలి. 12వ తరగతి వరకూ ఉన్న 70 లక్షల మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ కూడా తయారు చేయాలి. కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, పెరుగుదలను నమోదు చేయాలి. పౌష్టికాహారం అందించటంతో పాటు అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు. అవిశ, మునగ, రకరకాల ఆకు కూరల్లో పౌష్టికాహారం లభిస్తుంది. పూర్వ కాలంలో మనం రోజూ తినే ఆహారంలోనే పోషకాహారాలు ఉండేవి. రాను రాను వాటిని ఆహారంగా తీసుకోవడం మానేయడం వల్లనే సమస్యలు వస్తున్నాయి. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలలోనూ పౌష్టికాహారాన్ని అందించేలా కార్యాచరణ ఉండాలి. వీలుంటే అన్న క్యాంటీన్లల్లో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి. ఇక డెలివరిల విషయంలో నార్మల్ డెలివరీలు పెరిగేలా చూడాలి... సీజేరియన్ ఆపరేషన్లు తగ్గాలి. ఈ మేరకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్రమైన ఓ కార్డు జారీ చేస్తాం. మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయింది. యూరోప్ లోని దాదాపు 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో.. ఒంటరిగా తయారైంది. సామాజిక వేడుకలే లేవు" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఒత్తిడి లేని విద్యాబోధనే లక్ష్యంగా... :** "పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలి. పరీక్షలు అంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేలా ఈ కార్యాచరణలో భాగం చేయాలి. ఒత్తిడి కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోడానికి వీల్లేదు. ఒత్తిడి లేని విద్యా విధానంతోనే కొత్త ఆలోచనలు వస్తాయి... ఇన్నోవేషన్లకు ఆస్కారం ఉంటుంది. విద్యా వ్యవస్థలో స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యతనివ్వాలి. వయోజన విద్యలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా డ్వాక్రా మహిళల సహకారం తీసుకోవాలి. నైపుణ్యాలు పెంచే అంశంపై కొత్తగా ఆలోచనలు చేయాలి. లేటరల్ ఎంట్రీ ఉండేలా యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో చర్యలు చేపట్టాలి. ఓ ఎలక్ట్రీషియన్ , ఓ కార్పెంటర్ వంటి వారు ఉన్నత విద్యను అభ్యసించి సర్టిఫికెట్లను పొందేలా కార్యాచరణ ఉండాలి. కేంద్రం అమలు చేస్తున్న కర్మయోగి పథకంలో ఏపీకి చెందిన వారే అగ్రస్థానంలో ఉన్నారు. నైపుణ్య కల్పనలో భాగంగా ఐటీఐలు, కళాశాలల్లో కాన్వొకేషన్లు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలి. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ ద్వారా ప్రైవేటు సంస్థలు యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంపై దృష్టి పెట్టాలి. వివిధ రంగాల్లో దేశంలో ఎక్కడున్నామనే అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా స్కిల్లింగ్ తో పాటు ఉద్యోగాలు ఏ మేరకు వస్తున్నాయనే అంశాన్నీ పర్యవేక్షించాలి. నైపుణ్యాభివృద్ధి రంగాన్ని మరింత బలోపేతం చేయాలి. నిధులను కూడా ఇంటిగ్రేట్ చేసుకోవాలి. రాష్ట్రంలో 38,608 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయి. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద నీటి నిల్వలకు అనుగుణంగా ప్రణాళికలు చేయాలి. చెరువులు, కాల్వలు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలి. దీంతో పాటు డీసిల్టింగ్, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్ లను తవ్వాలి, నిల్వలు పెరిగేలా చూడాలి ప్రస్తుతం 7.34 భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భ నీటి నిల్వలు పెరిగితే పర్యావరణ పరంగా మంచిది. విద్యుత్ కూడా ఆదా అవుతుంది. నీటి బ్యాంకు తరహాలో భూగర్భ జలాలు వినియోగం జరగాలి. వాటిని సద్వినియోగం చేసుకుంటేనే మెరుగైన ఫలితాలు సాధించగలం" అని సీఎం వివరించారు.

**జీ రామ్ జీ పనులపై కార్యాచరణ సిద్ధం చేయాలి :** "పారిశ్రామిక కాలుష్యం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలి. సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందాలి. బోర్ల నుంచి కలుషితమైన నీరు రావటానికి వీల్లేకుండా చూడాలి. ఆశ్రమ బాలుర హాస్టల్ లో కలుషిత నీరు కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైన పరిస్థితి ఎదురైంది. ఈ తరహా ఘటనలు ఇక రాష్ట్రంలో ఉత్పన్నం కాకూడదు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే... దానికి సంబంధిత జిల్లా కలెక్టర్, ఇంఛార్జీ మంత్రులదే బాధ్యత. వేసవి రాబోతోంది. నీటి ఎద్దడి అనేది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటి నుంచే సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలి. తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవడంతోపాటు... పశువుల దాణాకూ ఇబ్బందులు రాకూడదు. పంచాయితీరాజ్ రోడ్లు, నీటి సంరక్షణా చర్యలు, గోకుల షెడ్లు, మేజిక్ డ్రెయిన్లు చేపట్టాలి"అని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై ప్రభుత్వానికి ఎందుకింత కక్ష?

- **33 ఏళ్ల సర్వీసుకే రిటైర్మెంటా?**
- **వైఎస్సార్సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి**




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** 33 ఏళ్ల సర్వీసు పూర్తయిన ఉద్యోగులకు తప్పనిసరి రిటైర్మెంట్ విధించేలా కూటమి ప్రభుత్వం తెస్తున్న ముసాయిదా నిబంధనలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వైఎస్సార్సీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నిబంధనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొత్త రూల్స్ ద్వారా ఉద్యోగులకు మేలు జరగాల్సిన సమయంలో, వారి విలువైన సేవను కోల్పోయేలా కూటమి ప్రభుత్వం రివర్స్ విధానాలతో ముందుకు వెళ్తోందని విమర్శించారు. 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు ఉన్నప్పటికీ, 33 ఏళ్ల సర్వీసు పూర్తయిన వారిని తప్పనిసరిగా ఉద్యోగం నుంచి తొలగించే నిబంధన ఉద్యోగులకు తీవ్ర నష్టం చేస్తుందని అన్నారు. ఒక ఉద్యోగి 25 ఏళ్ల వయస్సులో ఉద్యోగంలో చేరితే, 33 సంవత్సరాల సర్వీసుతోనే 58 ఏళ్లకే రిటైర్ కావాల్సి వస్తుందని, దాంతో నాలుగేళ్ల విలువైన సేవ కోల్పోతారని పేర్కొన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగులపై కపట ప్రేమతో వారిని తొలగించే విధానాలు తీసుకొస్తోందని ఆరోపించారు.

**హామీలు గాలికొదిలేసిన ప్రభుత్వం :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, మధ్యంతర భృతి, పీఆర్సీ, బకాయిల చెల్లింపులపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని మండిపడ్డారు. గ్రంథాలయ సంస్థలలో పనిచేసిన ఉద్యోగులు రిటైర్ అయిన రెండేళ్లైనా పెన్షన్ అందని పరిస్థితి ఉందని, జీతాలు ఒకటో తేదీకి ఇస్తున్నామని చెప్పినా చాలా చోట్ల 12వ తేదీ వరకూ కూడా రాకుండా ఆలస్యం అవుతోందని తెలిపారు.

**సచివాలయ ఉద్యోగులపై ఒత్తిళ్లు :** లక్షా 20 వేల మంది పనిచేస్తున్న సచివాలయ వ్యవస్థలో సర్వేల పేరుతో తీవ్ర ఒత్తిడి పెడుతున్నారని ఆరోపించారు. వాలంటీర్ల వ్యవస్థ తొలగించిన తర్వాత ప్రతి ఉద్యోగి సుమారు 100 ఇళ్లకు సేవలు అందిస్తుంటే, ఇప్పుడు ఏకీకృత కుటుంబ సర్వే పేరుతో మరింత భారాన్ని మోపుతున్నారని అన్నారు. రోజుకు 8-10 సర్వేలు మాత్రమే చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, అధిక టార్గెట్లు పెట్టి వేధిస్తున్నారని చెప్పారు. ఈ ఒత్తిళ్ల కారణంగా ఇటీవల 30 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు, గుండెపోటులు, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ఉండి మండలంలోని నాగ ప్రశాంతి, అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో మరో ఉద్యోగి, విజయనగరంలో ఓ ఏఎన్ఎం మరణాలు ఇందుకు నిదర్శనమని తెలిపారు.


**ప్రమోషన్లు లేవు.. ఇంక్రిమెంట్లు రావు :** సచివాలయ ఉద్యోగులకు ఏడేళ్లుగా ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని, ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ పథకాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. వాలంటీర్ల విధులు కూడా వీళ్లపై మోపి, సొంత ట్యాబ్‌లు, ఇంటర్నెట్ ఖర్చులు భరించాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారని అన్నారు. మహిళా ఉద్యోగులను రాత్రివరకూ, సెలవుదినాల్లోనూ పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డీఏలు, పీఆర్సీ, బకాయిల చెల్లింపుల్లో జాప్యం చేస్తూ కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, ఉద్యోగులు చెల్లిస్తున్న కట్టుబాట్లను మాత్రం సకాలంలో వసూలు చేస్తోందని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో అమలైన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ బకాయిలు చెల్లించక ఆసుపత్రుల్లో వైద్యం నిలిచిపోతున్న పరిస్థితి ఉందన్నారు. పెన్షనర్లు వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతుంటే, వారి బకాయిలు ఎక్కడికి వెళు తున్నాయో తెలియడం లేదని ప్రశ్నించారు.

ఉద్యోగులపై కక్షసాధింపులు మానేసి, వెంటనే ఈ నిబంధనలను ఉపసంహరించుకోవాలని, హామీలను అమలు చేయాలని నలమారు చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- **అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీలు సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ( పీ.జీ.ఆర్ఎస్) జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్ లో రెవెన్యూ, నాన్ రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు 466 అర్జీలను అందించారు. ఇందులో జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగిన పీ.జీ.ఆర్ఎస్ కు 357 అర్జీలు, తెనాలి డివిజన్ స్థాయికి సంబంధించి 34, గుంటూరు డివిజన్ స్థాయికిసంబంధించి 15, నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలకు 60 అర్జీలు అందాయి. పీ.జీ.ఆర్ఎస్ లోని రెవెన్యూ క్లినిక్ లో జిల్లాలోని 18 మండలాల తహసీల్దార్లు రెవెన్యూ అంశాల అర్జీలు స్వీకరించి, సత్వరమే పరిష్కారించే అర్జీలను పరిష్కర దిశగా చర్యలు తీసుకొని, ఇతర అర్జీల పరిష్కారానికి నిర్దేశిత కాల పరిమితిని తెలియచేశారు. మార్గదర్శకాలు పాటిస్తూ అర్జీలను విత్ ఇన్ ఎస్ఎల్ఏ లోనే పరిష్కరించేలా జిల్లా అధికారులందరూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లారెవెన్యూ అధికారి సూచించారు.

**పీజీఆర్ఎస్ లో ప్రజలు సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీల వివరాలు**

నల్లచెరువు కు చెందిన ఎస్ కె మొబీనా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ అందించారు. పెదకాకాని ఉప్పలపాడు కి చెందిన. ఎ ఎల్ ప్రసన్న ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని అర్జీ అందించారు. మేడికొండూరు మండలం పేరేచర్లకు చెందిన జి సూర్యనారాయణ తన స్థలంలో నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను పక్కకు మార్చాలని అర్జీ అందించారు. పెదకాకాని మండలం ఉప్పలపాడు కు చెందిన పి రామకృష్ణ ప్రసాద్ గ్రామం సమీపంలోని హై లెవెల్ ఛానల్ యూటీ వద్ద మరమ్మత్తులు చేయాలని కోరుతూ అర్జీ అందించారు. వట్టిచెరుకూరు మండలం చమళ్ళమూడి గ్రామానికి చెందిన ఆలా నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకున్న పశువుల పాకకు పెండింగ్ బిల్లులు మందులు చేయాలని కోరుతూ అర్జీ అందించారు. గుంటూరు వెంకటప్పయ్య కాలనీకి చెందిన ఏ దేవేంద్ర కుమార్ కాలనీలో అక్రమణ నిర్మాణాలను తొలగించాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న డాక్టర్ విజయ.



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు , ప్రముఖ న్యూరాలజిస్ట్ డా. పి. విజయ, ఫిబ్రవరి 4-6 తేదీలలో అమెరికాలోని న్యూ ఆర్లియన్స్, లూసియానాలో ఎర్నెస్ట్ ఎన్. మోరియల్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ 2026లో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించారు.

అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాయింట్ సింపోసియం నందు డా. విజయ ఆతిధ్య స్పీకర్ గా పాల్గొని పలు అంశం పై మాట్లాడారు. ఒకసారి పక్షవాతం వచ్చిన వారికీ మళ్లీ వచ్చే అవకాశం సుమారు 20% వరకు ఉందని డా విజయ తెలిపారు. రక్తాన్ని పలుచన చేసే మందులు (బ్లడ్ థిన్నర్స్) ఆపివేయడం, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ సరైన నియంత్రణలో లేకపోవడం, అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా పక్షవాతం మళ్లీ సంభవిస్తుందని తెలిపారు. పక్షవాతం నుండి కోలుకున్న రోగులు జీవితాంతం చికిత్స , న్యూరాలజిస్ట్ పర్యవేక్షణ అవసరమని డా. విజయ ప్రత్యేకంగా వివరించారు..

ఇంకా ఈ సమావేశంలో నరాల జబ్బులు వైద్య విధానాన్ని ప్రభావితం చేసిన అనేక ముఖ్యమైన పరిశోధన పత్రాలు సమర్పించ బడ్డాయి చిన్న పిల్లల్లో వచ్చే తీవ్రమైన పక్షవాతాలకి కూడా మెకానికల్ థ్రోంబెక్టమీ వంటి ఎండోవాస్క్యులర్ చికిత్సల ద్వారా ఫలితం ఉంటుందన్నారు. ఐ వి థ్రోంబోలైసిస్: ఎంపిక చేసిన రోగుల్లో ఆధునిక ఎం.ఆర్.ఐ సిటీ సాంకేతికతల సహాయంతో లక్షణాలు ప్రారంభమైన తరువాత 9 గంటల వరకు క్లాట్ను కరిగించే మందులు సురక్షితంగా ఇవ్వవచ్చు.

పక్షవాత లక్షణాలు కనపడిన పేషంట్లని ముందస్తు సమాచారం ఇచ్చి స్ట్రోక్ అంబులెన్సు లో వేగంగా అధునాతన స్ట్రోక్ సెంటర్లకు తరలించాలని సిఫారసు చేశారు ఎందుకంటే పక్షవాతం లో ప్రతి నిమిషం విలువైనది.

ఈ ఏడాది ఐ ఎస్ సి 2026 సమావేశానికి ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికాస్, ఓషియానియా మరియు మిడిల్ ఈస్ట్ ప్రాంతాల నుండి 70కు పైగా దేశాలకు చెందిన 5,000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో న్యూరాలజిస్టులు, స్ట్రోక్ శాస్త్రవేత్తలు, పునరావాస నిపుణులు, నర్సులు, అనుబంధ ఆరోగ్య సిబ్బంది, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ప్రజారోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు ఇది ప్రపంచవ్యాప్తంగా స్ట్రోక్ పరిశోధన,చికిత్సలో సమగ్ర సహకారాన్ని ప్రతిబింబిస్తుందని డా విజయ తెలిపారు.

## రాష్ట్ర కాపు నేత ను పరామర్శించిన మాజీ మంత్రి గాలి కరుణాకరరెడ్డి

**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర కాపు నాడు ఉపాధ్యక్షులు శేగినేని పోతులూరయ్య తండ్రి తెలుగుదేశం నాయకులు లింగాల దిన్నెపల్లి ఆయకట్టు చైర్మన్ గురువయ్య ఆదివారం రోజు గుండె పోటు తో మృతి చెందారు. ఈరోజు ఆయన పార్థివ దేహానికి కర్ణాటక మాజీ మంత్రి వర్యులు గాలి కరుణాకర రెడ్డీ నివాళులు అర్పించారు. అనంతరం పోతులూరయ్య కుటుంబ సభ్యులు కు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈయన తొ పాటు బి. మఠం టీడీపీ నాయకులు ముడుమల పోలిరెడ్డి బద్వేల్ బీజేపీ నాయకులు పోతురాజు కృష్ణ బద్వేల్ మాజీ కౌన్సిలర్ తుమ్మిశెట్టి వెంకట సుబ్బయ్యపూర్వపు మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల సోదరుడు వీరభద్ర స్వామీ వున్నారు.

రాష్ట్రకాపునేత ను పరామర్శించిన రాష్ట్రకాపునాడు రాష్ట్ర అధ్యక్షులు నారాయణ స్వామీ రాయల్ మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మైదుకూరు టీడీపీ నాయకులు ఆకుల కృష్ణయ్య మాదం రమణ బి.మఠం టీడీపి అధ్యక్షులు చెన్ను పల్లి సుబ్బారెడ్డి

టీడీపి నాయకులు చెన్ను పల్లి జయరామిరెడ్డి మేకల సుధాకర్ యాదవ్ గంగయ్య యాదవ్ అమృతయ్య సంటెయ్య జామకాయలు పుల్లయ్య సుధాకర్ ఎర్రబల్లి ఎల్లయ్య తదితరులు వున్నారు.



## అలరించిన జాతీయ స్థాయి సాంప్రదాయ నృత్య పోటీలు

**విజయవాడ, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**

మానవ జీవితాన్ని అద్దంపట్టేవి మరియు మానవ రుగ్మతలకు దూరం చేసేవే కళలు. అందులో భారతీయ కళలు గురించి మాట్లాడుకోవాలంటే ఎంతో ఘనంగా చెప్పుకోవచ్చు. మానవ రుగ్మతలను పోగొట్టడానికి భరతముని చేసిన గొప్ప ప్రయోగమే నాట్యశాస్త్రం. ఇందులో రస సిద్ధాంతం, నాటకం, సంగీతం, నృత్యం వంటి ప్రక్రియలు జోడింపబడ్డాయి. ఈ నాట్యశాస్త్రం ప్రపంచమంతటా గుర్తింపు పొందినది. భరతముని జయంతిని సంస్మరించుకుంటూ సంస్కార భారతి విజయవాడ మహానగర్ జాతీయస్థాయి నృత్య పోటీలకు కళాకారులకు ఆహ్వానం పలికి రెండు రోజులపాటు అనగా ఫిబ్రవరి 7 మరియు 8 తేదీలలో ఎంతో ఘనంగా పోటీలను ఏర్పాటు చేశారు. సుమారు ఐదు వందల పైచిలుకు నృత్య కళాకారులు ఈ పోటీలలో తమ కళారీతులను ప్రదర్శించడం జరిగింది. కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం మరియు జానపద నృత్యం వంటి ప్రక్రియలలో సబ్- జూనియర్స్, జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో పోటీలు జరిగాయి. ఎంచుకున్న ఐదు ప్రాంగణాలలో మొదటిరోజు వివిధ విభాగాలలో పోటీలు జరిగాయి, ముగింపు పోటీలు, సభ మరియు బహుమతి ప్రధానం విజయవాడ, అజిత్ సింగ్ నగర్ లోని శ్రీ వివేకానంద సెంటినరీ హైస్కూల్లో ఘనంగా జరిగాయి. పది మంది ప్రముఖ నాట్యాచార్యులు ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఆపై వారిని సన్మానించారు. ప్రముఖ వ్యాపారవేత్తలు కోగంటి సత్యం, చాలవాది మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు. సమాజంలో కళలకు సంబంధించి గురుశిష్య పరంపరని ముందుకి కొనసాగించాలని వక్తలు మార్గ నిర్దేశం చేశారు. సంస్కార భారతి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డా. పి.వి.ఎన్. కృష్ణ, విజయవాడ మహానగర్ అధ్యక్షులు పి.వి. భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో సంస్థ కార్యవర్గం భరతముని జయంతి- జాతీయ స్థాయి నృత్య పోటీలను దిగ్విజయంగా నిర్వహించారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేత




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇబ్రహీంపట్నంలోని స్టెల్లా కళాశాలలో గత రెండు రోజులుగా భవిత విద్యార్థినీ--విద్యార్థులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఆర్ట్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం భవిత కేంద్రానికి చెందిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ (డీఈవో), జిల్లా సమన్వ యకర్తలు కే. నారాయణ, భారతి కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో చంద్రకళ మాట్లాడుతూ, ముందుగా ప్రతి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు పోటీల్లో చక్కగా పాల్గొని "మేము ఏ విషయంలోనూ తక్కువ కాదు" అని నిరూపించుకున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్న విద్యార్థులను చూసి ఎంతో గర్వంగా ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అధికారులకు, ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారులు చె. పుష్పలత, పీ.వి. మాలిని విద్యార్థులను అభినందించారు. అలాగే ప్రత్యేక ఉపాధ్యాయులు సాధిక్, చంద్రావతి, ఉష, దొంత మాల నాగేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)



**మైలవరం, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**

మైలవరంలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వసంత క్రికెట్ టోర్నమెంట్ను జనసేన పార్టీ నాయకులు అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కల రామ్మోహన్ రావు మాట్లాడుతూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొం దించుకోవడం శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతుం దని అన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఐక్యత, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు, కూటమి నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## కాకినాడ డీఆర్ఓగా తిప్పే నాయక్

**కాకినాడ, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**



కాకినాడ జిల్లా నూతన డీఆర్ఓగా డాక్టర్ డి. తిప్పే నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారికంగా ఆయన బాధ్యతలు చేపట్టారు. తిప్పే నాయక్ గతంలో 2024 ఎన్నికల సమయం లో కాకినాడలో డీఆర్ఓగా విధులు నిర్వహించారు. అనంతరం బదిలీపై అనం తపురం జిల్లాలో కెఆర్ఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులై సుమారు 14 నెలల పాటు సేవలందించారు. తాజాగా మళ్లీ కాకినాడకు డీఆర్ఓగా నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనకు రెండుసార్లు డీఆర్ఓగా అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, ఉద్యోగులు, అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.






### సైన్యాధ్యక్షుడికి మద్దతుగా...

# తరలి వచ్చిన వేల మంది సైన్యం







- విద్యాసాగర్, డి.వి. రమణ నామినేషన్ల మహోత్సవ సంబరం
- వెల్లువెత్తిన అభిమాన జనసంద్రం
- భారీ ఊరేగింపుతో...ఉద్యోగుల ఆనందోత్సాహాలు

**విజయవాడ, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**

కార్య దక్షత కలిగిన నాయకుడు తమకు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎలుగెత్తి చాటిన అరుదైన సందర్భం ఇది. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గంలోని వివిధ పదవుల భర్తీ కోసం నేడు జరిగిన ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణలు నామినేషన్ల కార్యక్రమం యావత్తు ఉద్యోగుల ఆనందోత్సాహాల మధ్య విజయవాడ నగరంలోని పాత బస్టాండ్ ప్రాంగణం నుంచి గాంధీనగర్ లోని రాష్ట్ర కార్యాలయం వరకు భారీ ర్యాలీతో ఎపి ఎన్జీజీవో సంఘం వర్ధిల్లాలి అనే నినాదాలతో కోలాహలంగా కిలోమీటర్ పొడవునా జన సందోహంతో జెండాలు చేతబట్టిన 'సాగర' సైన్యం కదం తొక్కింది. కొంతమంది మహిళా ఉద్యోగులు దారి పొడవునా ఆనంద నృత్యాలు చేస్తూ విద్యాసాగర్ బృందానికి స్వాగతం పలికారు. వారి ఉత్సాహం చూసిన నాయకుడు సైతం వారితో జత కలిపి వారితో కలిసి నర్తించారు. తలపెట్టిన పనిలో విజయం సాధించేంత వరకు విశ్రమించని నాయకుడిని అభినందించేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి తరలి వచ్చిన వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులతో ఊరేగింపు అపూర్వంగా గతంలో మున్నెన్నడూ లేని రీతిలో అద్వితీయంగా... తమ అభిమాన నాయకుడిని ఎన్నుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి మరీ తమ మద్దతు తెలియజేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు ముందు వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగులకు చట్టబద్ధంగా దక్కాల్సిన ప్రతి ఒక్క అంశాన్ని వివిధ రూపాల్లో సాధించామన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు తమ కార్యవర్గ బృందాన్ని మరొకసారి ఆశీర్వదించాలని ఉద్యోగులను కోరుతున్నామన్నారు. చేపట్టిన పనిలో విజయం సాధించేంతవరకు విశ్రమించకుండా నిరం తరం ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడడమే లక్ష్యంగా గత రెండేళ్లలో తాము పనిచేసి చూపించామన్నారు. తాము తలపెట్టిన కొన్ని కార్యక్రమాలు అసంపూర్తిగా ఉన్న క్రమంలో మరొకసారి తన బృందం ఏకగ్రీవంగా ఎన్నికవు తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నా మన్నారు. తనపై నమ్మకంతో తరలివ చ్చిన మంది ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తన పనితీరు ఉంటుందన్నారు. ఇప్పటివరకు తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి మనఃస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మరింత నిబద్ధతతో ఉద్యోగులకు మేలు చేసే మరిన్ని ప్రయోజ నకరమైన కార్యక్రమాలు ఉంటాయని హామీ ఇస్తున్నానన్నారు.




# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- భావి భారత పౌరులను సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దాలి
- డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ తాళ్లపల్లి సాయిసుధీర్




**విజయవాడ, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రపంచవ్యాప్తంగా నేడు కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) వంటి ఆధునిక సాంకేతికతలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, నేటి యువతరం ఈ కోర్సులను తమ వృత్తి విద్యతో అనుసంధానించుకుని ముందుకు సాగితే అత్యుత్తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ తాళ్లపల్లి సాయిసుధీర్ అన్నారు. విజయవాడ ఒన్‌టౌన్‌లోని కెబిఎన్ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్ఆర్ఎస్పి బీఈడీ కళాశాలలో చదివి 'డీఎస్సీ--2025' ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన పూర్వ విద్యార్థులకు నన్నయ కళావేదిక (రీడింగ్ రూమ్)లో ఆదివారం ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఎస్పి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం. సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ తాళ్లపల్లి సాయిసుధీర్ ప్రసంగించారు.

సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే యువశక్తి కీలకమని, అలాంటి భావి భారత యువశక్తిని తయారుచేసే సత్తా ఉపాధ్యాయులు, అధ్యాపకులకే ఉందన్నారు. 'అన్నదానం ఆకలిని తీరిస్తే... అక్షరదానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది' అన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి మాటలను గుర్తు చేస్తూ, ఉపాధ్యాయులు ఆ స్ఫూర్తితో పనిచేయాలన్నారు. సరికొత్త ఆలోచనలతో భావి భారత పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. దేశానికి మార్గదర్శకత్వం వహించే నవతరం రూపకల్పనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఒక గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బలంగా ఉంటే ఆ గ్రామ స్వరూపమే మారుతుందని, విద్యార్థుల సందడి పెరిగి, బాల్య వివాహాలు తగ్గడంతో పాటు అక్షరాస్యత శాతం గణనీయంగా పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతారని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి సంఘాలు బలోపేతం కావడం ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సులభంగా సమకూరుతాయని, మంచి ఆటస్థలాలు ఏర్పడి పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు బలంగా ఉండాలంటే, వాటికి అనుబంధంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు కూడా బలంగా ఉండాలని సూచించారు. ఇందుకు ఉపాధ్యాయుల కృషితో పాటు ప్రభుత్వాల సహకారం అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఏటేటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం శుభపరిణామమన్నారు. భావి ఉపాధ్యాయులు ఇక్కడ పొందే శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ రంగంలో మంచి ఉపాధ్యాయులుగా స్థిరపడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎస్పి బీఈడీ కళాశాల ప్రెసిడెంట్ మహంకాళి మోహనరావు, పూర్వ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం

**మైలవరం, ఫిబ్రవరి 09 (జర్నలిస్ట్ ఫైల్)**






లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో మైలవరం జమిందార్, ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ లయన్ ఎస్ వి సుధాకర్ రావు సౌజన్యంతో ఆదివారం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో సుశ్రిత ఫౌండేషన్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం తాసిల్దార్ అబ్దుల్ దరియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణం, జెడ్ సి తిరుమల శెట్టి శ్రీధర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కే కృష్ణారెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలువాది మధుసూదన్ రావు, సీనియర్ లైన్స్ సభ్యులు లేళ్ల ఏడుకొండలు, మద్దినేని శ్రీనివాసరావు, పులిపాటి శ్రీనివాసరావు, బాలాజీ , సంగు ప్రసాద్, శివకృష్ణ, దినేష్ బాబు, గోపాల్ మాస్టారు, ప్రసాద్ మాస్టారు, జి కోటిరెడ్డి, వి బాలాజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ సీతారామ గానసభ నిర్వాహణలో శాస్త్రీయ సంగీత ఉత్సవములు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):కళల కాణాచి తెనాలిలో శ్రీ సీతారామ గానసభ ద్వారా శాస్త్రీయ సంగీత వికాసానికి విలువైన సేవలు అందించిన నారుమంచి సుబ్బారావు, పూర్వ అధ్యక్షులు పిరాట్ల నారాయణమూర్తి లను, స్మరించుకుంటూ శ్రీ సీతారామ గాన సభ శాస్త్రీయ సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.
స్థానిక ఎంఎస్ పాలెం లోని పిరాట్ల నారాయణమూర్తి నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శ్రీ సీతారామ గానసభ ద్వారా నిర్వహించే శాస్త్రీయ సంగీత ఉత్సవముల వివరాలను వెల్లడించారు. సంస్థ కార్యదర్శి దుర్భా హరిబాబు శాస్త్రి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ మంగళవారం నుండి, 12వ తేదీ గురువారం వరకు,స్థానిక బోస్ రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల, ఓపెన్ ఆడిటోరియం పైన, శాస్త్రీయ సంగీత ఉత్సవములు ప్రతిరోజూ సాయంత్రం, 6గంటలకు ప్రారంభమవుతాయని, సంగీత అభిమానులు పాల్గొని కార్యక్రమాల మాధుర్యాన్ని ఆస్వాదించాలని కోరారు. ప్రారంభ కార్యక్రమంగా, విజయవాడకు చెందిన,మల్లాది సింధు రాజేశ్వరి గాత్ర కచేరి, బుధవారం సాయంత్రం మల్లాది శివానంద యశస్వి గాత్రకచేరి, గురువారం సాయంత్రం ముగింపుగా, గుంటూరుకు చెందిన ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి భాగవతార్ హరికథాగానం ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు పిరాట్ల రమణి, సహాయ కార్యదర్శి కె.వి రామకృష్ణ, ఉపాధ్యక్షులు దుర్భా కౌండిన్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యునికి, ఇద్దరు స్టాఫ్ నర్స్‌లకి మెమోలు జారీ



○ సిబ్బంది నిర్లక్ష్యంతో భక్తుడి మృతి పై విచారణ చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు

బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బంది పై సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా బి.మఠం పీహెచ్సీని తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని పిలిపించి విచారణ చేశారు. ఈనెల 8వ తారీకు అనగా ఆదివారం పిహెచ్సిలో వైద్య సిబ్బంది లేరన్న ఆరోపణపై ఆయన ఈ విచారణ చేపట్టారు. 8వ తేదీన జరిగిన పరిణామాలపై ఆయన విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని ఒక వైద్యునికి షోకాజు జారీ ఇద్దరు స్టాఫ్ నర్సు లకి మెమో జారీ చేశామని డి. ఎం ఉహెచ్. ఓ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం సిబ్బందిని పిలిపించి విచారించి వారి వద్ద నుండి రాతపూర్వకంగా వివరణ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజనల్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ మల్లేష్ డాక్టర్ సంపత్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సీనియర్ ఎంటమాలజిస్ట్ ఖాజాఎఆఫీస్ సూపర్డెంట్ సత్య సిహెచ్ఓ సాంబశివారెడ్డి సూపర్వైజర్ పుష్పరాజ్ హెల్త్ అసిస్టెంట్ మాధవ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ విజేత ఓంకార్ వెంకట నాగేశ్వరరావు



○ శ్రమయేవ జయతే నానుడికి వారసుడు : డిఎస్పీ

తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):గ్రామ కార్యదర్శిగా విధి నిర్వాహణలో నిబద్ధతగా ఉంటూ గ్రామస్తుల మన్ననలు పొందిన, అడపాల ఓంకార్ వెంకట నాగేశ్వరరావు గ్రూప్ వన్ లొ డిఎస్పీ పోస్టు దక్కించుకున్న క్రమం, శ్రమయేవ జయతే నానుడికి నిదర్శనమని తెనాలి డిఎస్పీ బి. జనార్ధనరావు ఓంకార్ వెంకంట నాగేశ్వరావు కు అభినందనల సత్కారాన్ని అందజేశారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలొ సోమవారం గ్రూప్ వన్ ద్వారా డిఎస్పీ గా అవకాశం దక్కించుకున్న అడపాల ఓంకార్ వెంకట నాగేశ్వరరావు అభినందన కార్యక్రమాన్ని డిఎస్పీ కార్యాలయంలొ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ బి. జనార్దన్ రావు మాట్లాడుతూ నాగేశ్వరరావులోని, క్రమశిక్షణ, లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదల, కఠోర శ్రమ ద్వారా విజయం వరించింది అన్న భావన వ్యక్తం చేశారు. 2014లో బీటెక్ చేసిన నాగేశ్వరరావు, మూడు సంవత్సరాలు ఢిల్లీలో సివిల్స్ కు శిక్షణ పొంది, ఆర్థిక ఇబ్బందుల కారణంగా, వెనక్కి వచ్చేసి,2019లో విలేజ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారని అన్నారు. అప్పటి నుండి తన లక్ష్యం సాధన కోసం,గ్రూప్ వన్ లొ,మూడు ప్రయత్నాలు విఫలమైనా, నాలుగవ ప్రయత్నంగా డీఎస్పీగా సెలెక్ట్ కావడం, యువతకు ఆదర్శమన్నారు. ఇందుకు సహకరించిన తండ్రి కోటేశ్వరరావును, నాగేశ్వరరావు సతీమణి గాయత్రిని సముచిత రీతిన సత్కరించారు. సత్కార గ్రహీత నాగేశ్వరావు మాట్లాడుతూ హోమ్ డిపార్ట్మెంట్ నుండి ఆహ్వానం రావడం ఆనందంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో విధి నిర్వహణలో నిజాయితీగా సమాజానికి సేవలు అందిస్తాననె భావనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు, టూ టౌన్ సిఐ రాముల నాయక్, త్రీటౌన్ సిఐ ఎస్ సాంబశివరావు, రూరల్ సి ఐ నాయబ్ రసూల్, ఎస్సై ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించండి

○ రంజాన్ మాసం సందర్భంగా కార్యాచరణ రూపొందించండి
○ చెత్త సేకరణలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించండి
○ శానిటేషన్‌పై ఎలాంటి అశ్రద్ధ వహించకండి
○ శానిటేషన్ సిబ్బందితో సమీక్షించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :త్వరలో రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంటూరు నగరంలోని మసీదుల వద్ద శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ అని, ఈ నేపథ్యంలో మసీదుల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ సక్రమంగా ఉండేలా దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో ఆవుల రోడ్లపై ఎక్కడంటే అక్కడ ఉంటున్నాయని, వీటి కారణంగా ప్రమాదాలు జరిగే మైక్రో ప్యాకెట్ల వారీగా శానిటేషన్ పై పర్యవేక్షణ ఉండాలన్నారు. డ్రెయినేజీల నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించవద్దని చెప్పారు. ప్రతి ప్రాంతంలో తడి, పొడి చెత్త కలెక్షన్ పక్కాగా ఉండాలని సూచించారు. మురుగు, చెత్త నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, తద్వారా వ్యాధులు ప్రబలుతాయని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించబోమన్నారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో బ్లాక్ పాయింట్స్ (చెత్త నిల్వ చేసే ప్రదేశాలు) కనిపిస్తున్నాయని, వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

○ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్): రైతుల ఆకాంక్షకు అనుగుణంగా రాజముద్రతతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. వినుకొండ మండలం గోకనకొండ గ్రామంలో సోమవారం నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షలకు పైగా రాజముద్ర తో పాస్ పుస్తకాలు ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత వైసిపి పాలనలో రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు వేసుకున్నారని, చివరికి సర్వే హద్దురాలు సైతం వదల్లేదు అన్నారు. ఫోటోలకి చిహ్నాలకు కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు సరిచేస్తూ కూటమి ప్రభుత్వం భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని తెలిపారు. గతంలో భూమి సబ్ డివిజన్ చేసేందుకు 550 రూపాయలు చెల్లించాల్సి ఉందని, నేడు కూటమి ప్రభుత్వ పాలనలో కేవలం 50 రూపాయలతో సబ్ డివిజన్ చేయటం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు నేత్రత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం సాగుతుందన్నారు. రైతు ఆర్థిక ఆదాయం పెంచేందుకు ఉద్యాన పంట సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ అనేక రాయితీ రుణాలు అందిస్తుందన్నారు. రైతులకు అందిస్తున్న సంక్షేమ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. గత వైసిపి పాలనలో గ్రామంలో వర్గాల మధ్య చించు, ప్రజల మధ్య వివాదాలు పెట్టి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అశాంతిని నెలకొల్పారన్నారు. పచ్చని పల్లెలు ప్రశాంతంగా ఉండాలని, గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో అన్ని పార్టీలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉండి, ఎన్నికల సమయంలో ఎవరి అభిమానానికి తగ్గట్టుగా ఓట్లు వేసుకొని అనంతరం గ్రామాభివృద్ధికి గ్రామ పెద్దలందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (డీ వార్మింగ్ డే)ను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం కింద చేపట్టడం జరుగుతోందని చెప్పారు. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో 17వ తేదీన ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు.
జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము రోజున డీవార్మింగ్ జరగని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన జరిగే మాప్–అప్ రోజున అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలని తెలిపారు. నులిపురుగులు ఉంటే పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని చెప్పారు. రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటాయన్నారు. పిల్లలకు నులిపురుగుల నిర్మూలన వలన రక్తహీనతను నివారిస్తుందని, పోషకాల గ్రాహ్యతను మెరుగు పడుతుందని, చదువుపై ఏకాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. పరిసరాలలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కే విజయలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగుల నుండి రక్షణకు శుభ్రత పాటించాలన్నారు. కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలన్నారు. బూట్లు, చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని, ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని సూచించారు.
ఏదైనా తినడానికి ముందు, తరువాత., మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడగాలని చెప్పారు. మాత్రను చప్పరించి లేదా బాగా నమిలి శుభ్రమైన నీటితో మింగాలని తెలిపారు. నులి పురుగుల మాత్ర వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఎవరికైన వికారం, కనుపు నొప్పి వంటి సమస్యలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తడి పొడి వ్యర్థాలను నూరు శాతం వేరువేరుగా సేకరించాలి

○ గుంటూరు నగర కమిషనర్ ఆదేశం



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు నగరంలో ప్రతి ఇంటి నుండి నూరు శాతం తడిపొడిగా వేరు వేరుగానే వ్యర్థాలు సేకరణ చేయాలని, ప్రజలు కూడా వేరుగా ఇచ్చి సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. సోమవారం 14, 19 వార్డ్ ల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా మైక్రో ప్యాకెట్ల మేరకు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను వేరువేరుగా ఇచ్చేలా కార్మికులు, కార్యదర్శులు అవగానన కల్గించాలన్నారు. ప్రతి రోజు సేకరణ జరుగుతున్న వ్యర్థాలను ఏటుకూరు రోడ్ లోని వేయింగ్ మెషిన్ ద్వారా తూకం చెక్ చేస్తారని, కాని ఎక్కువ డివిజన్ల నుండి నిర్దేశిత లక్ష్యం కంటే తక్కువ రావడం గమనించామని, అంటే ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ సమర్ధవంతంగా జరగడం లేదని తెలుస్తుందాన్నారు. మంగళవారం నుండి ఎంహెచ్ఓ, వెహికిల్ షెడ్ డిఈఈలు ఏ వార్డ్ నుండి వస్తున్న వాహనంలో తక్కువ చెత్త వస్తుంది రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడా బ్లాక్ స్పాట్ లు ఉండడానికి వీలు లేదన్నారు. కమర్షియల్ చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, సదరు ఏజన్సీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి. సేకరణ సక్రమంగా చేయకుంటే చర్యలు తీసుకుంటామని తెలియచేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. అనంతరం అభివృద్ధి పనుల గూర్చి అడిగి తెలుసుకొని, పనుల్లో జాప్యం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాణి, టెండర్ పొందిన పనులు నిర్దేశిత గడువులోగా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత వహించాలన్నారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో పెండింగ్ అభివృద్ధి పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే, ఆస్తి పన్ను వసూళ్లు నూరు శాతం పూర్తీ చేయాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ, ఈఈలు విష్ణు, వేణు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్‌కు ఘనంగా డి-మోబిలైజేషన్ వేడుకలు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ బలగాల శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఆయుధాల వాడుకలో నైపుణ్యాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యంగా గత 10 రోజులుగా నిర్వహించిన "మొబిలైజేషన్ (శిక్షణ)" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో భాగంగా పోలీస్ సిబ్బందికి వ్యాయామం, యోగా, ఆయుధాల ఫైరింగ్‌కు సంబంధించిన విస్తృత శిక్షణ అందించారు.
ఈ శిక్షణ ముగింపు సందర్భంగా నిన్న సాయంత్రం పోలీస్ పరేడ్ మైదానంలో "డి–మొబిలైజేషన్ పరేడ్" నిర్వహించారు. అనంతరం రాత్రి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఘనంగా బడా ఖానా ఏర్పాటు చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం జిల్లా పోలీస్ శాఖకు వెన్నెముక లాంటిదని అన్నారు. నిత్యం బందోబస్తు విధులతో బిజీగా ఉండే గుంటూరు జిల్లాలో భద్రతా విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వ్ బలగాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధులను సమర్ధవంతంగా నిర్వహించగలుగుతున్నారంటే, దానికి వారి కుటుంబ సభ్యుల సహకారమే ప్రధాన కారణమని పేర్కొని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
డి–మొబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పోలీస్ సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి, విధుల నిర్వహణలో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. గుంటూరు జిల్లా వంటి సున్నితమైన, ప్రతిష్ఠాత్మక జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో బాధ్యతాయుతమని, ఇప్పటివరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు.
ఈ సందర్భంగా ఎస్పీ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడంతో పాటు, 13 ప్లాటూన్లు స్వయంగా సిద్ధం చేసిన భోజన పదార్థాలను ప్రతి ప్లాటూన్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్లాటూన్ సిబ్బందితో మాట్లాడి, వంటకాల వివరాలు అడిగి తెలుసుకొని రుచి చూసారు.
2013లో నిర్వహించిన డి–మొబిలైజేషన్ కార్యక్రమాన్ని, 2026లో మళ్లీ నిర్వహించుకునే అవకాశం కల్పించినందుకు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ బలగాల తరపున అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), ఏ. హనుమంతు (ఏఆర్), ఏఆర్ డీఎస్పీ సంకురయ్య, ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐలు, ఆర్ఐలు సురేష్, శివరామకృష్ణ, శ్రీహరిరెడ్డి, శ్రీనివాసరావు, రామకృష్ణ రెడ్డి, ఆర్ఎస్ఐలు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరుచూరి వీర రాఘవులు సేవా సమితి ఆధ్వర్యంలో లా విద్యార్థికి పుస్తకాల పంపిణీ



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు నగరంలో పరుచూరి వీర రాఘవులు సేవా సమితి ఆధ్వర్యంలో, అధ్యక్షుడు పరుచూరి సంజీవరావు సౌజన్యంతో రామిరెడ్డితోటకు చెందిన వెంకటేశ్వరరావు అనే లా విద్యార్థికి అవసరమైన విలువైన న్యాయ పుస్తకాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా అందజేశారు.
ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవా సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరికీ హక్కు అని పేర్కొంటూ, ఆ దిశగా పరుచూరి వీర రాఘవులు సేవా సమితి చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని పేర్కొన్న ఆమె, లా విద్య ద్వారా వెంకటేశ్వరరావు మంచి భవిష్యత్తును నిర్మించుకుని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామరాజు గడ్డ కిరణ్, సాంబశివరావు, కే. సుబ్బారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



○ నగర మేయర్ రవీంద్ర ఆదేశం


ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ ప్రజలు అందించే ఫిర్యాదులను శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వార్డ్ సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించేలా నోడల్ అధికారులు, విభాగాధిపతులు పర్యవేక్షణ చేయాలనన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్యం, ఆక్రమణలు వంటి సమస్యల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి అర్జీని ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామనే భరోసా ప్రజలకు కల్పించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 58 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 16, రెవెన్యూ విభాగం 15, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ 3, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్) : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి ఆదేశాల మేరకు మఠం మేనేజర్ ఈశ్వరాచారి సూచనల తో ప్రతినెల 9 వ తారీఖున స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం వీరబ్రహ్మేంద్రస్వామి మఠం తరపున అందించడం జరుగుతుంది. ఈ క్రమంలో సోమవారం వైద్య పరీక్షల నిమిత్తం పీహెచ్ సి కి విచ్చేసిన గర్భిణీ లకి డాక్టర్ సంపత్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది శ్రీను వేణుగోపాల్ కిరణ్ ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) : బ్రహ్మంగారిమఠం మండలం జౌకుపల్లి గ్రామ సమీపంలోని బ్రహ్మం సాగర్ కాలువ నందు ఈనెల 5వ తేదీ పందిటి ఓబులేసు కోడూరు సతీష్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయంపై కుటుంబ సభ్యులు ఎంఆర్పిఎస్ నాయకులు మృతికి గల కారణాలను త్వరితగతిన నిగ్గు తేల్చాలని వారిద్దరిది ముమ్మాటికి హత్యానని మృతికి గల వ్యక్తులను అరెస్టు చేసి నిజాన్ని నిగ్గు తేల్చాలని మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి ఎమ్మార్పిఎస్ పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ మరియు బ్రహ్మంగారి మఠం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ లు డిమాండ్ చేశారు. అట్లు నిగ్గుతెల్చని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, కే ఎన్ రాజు, సుభాష్,నారాయణ, చలపతి, మృతి చెందిన వారి బంధువులు ఎల్లమ్మ, ఓబులమ్మ తదితరులు కలరు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# 12వ వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి

○ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):**12వ వేతన సవరణ కమీషన్ ను నియమించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాసరావు లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . జూలై 1 2023 నుండి పి ఆర్ సి అమలు కావలసి ఉన్నా రెండున్నర సంవత్సరం ఇప్పటికే గడిచిపోయిందని వివరించారు. కావున వెంటనే వేతన సవరణ కమిటీని నియమించాలని కోరారు.

చైర్మన్ గా విశ్రాంత న్యాయమూర్తిని నియమించాలని విన్నవించారు. ఇప్పటికే ఆలస్యమైనందున కమిషన్ గడువు మూడు నెలల వ్యవధిగా ఉండేలా చూడాలన్నారు. గతంలో సాంకేతికత లభ్యం లేకపోవడంతో నెలకు ఒక కుటుంబం యొక్క ఖర్చు పెరిగిన ధరల సూచికతో పోల్చడానికి అధిక సమయం, కాలం తీసుకునేదని విశ్లేషించారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక అందుబాటులో ఉండడం వల్ల, సమాచారమంతా అంతర్జాలంలో లభ్యమవుతోందని కావున ఆ సమయం 15 రోజులకే సరిపోతుందని తెలిపారు. పి ఆర్ సి కమిషన్ రిపోర్టును మూడు నెలల లోపు తెప్పించుకొని 40 శాతం పైగా ఫిట్మెంట్ను ఇచ్చి పిఆర్సి అమలు చేయాలని కోరారు. అంతవరకు 29% మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీనివాసపురం జీపు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దిగ్భ్రాంతి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం సమీపంలో జరిగిన జీపు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూలీ పనుల నిమిత్తం వెళ్లిన కార్మికులు ఈ ప్రమాదంలో మృత్యువాత పడటం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో వారికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు.గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని పీవీఎన్ మాధవ్ కోరారు.

# ఏపీ వైద్య మండలి కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఫలితాలు

○ 55% పోలింగ్ నమోదు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : ఏపీ వైద్య మండలి కార్యవర్గంలోని 13 మంది సభ్యుల ఎన్నికకు సోమవారం పోలింగ్ జరిగింది. మొత్తం 56,156కుగాను 30,773 మంది .(55%) వైద్యులు "ఈ ఓటింగ్" ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలుత ప్రకటించిన ప్రకారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగియాల్సి ఉంది. ఓటింగ్ సమయంలో రద్దీ పెరిగి తలెత్తిన సాంకేతిక కారణాలు దృష్ట్యా వైద్యుల విజ్ఞప్తి మేరకు రాత్రి 8 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఫలితాలను మంగళవారం ప్రకటిస్తామని రిటర్నింగ్ ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు వెల్లడించారు కార్యవర్గంలోని 13 స్థానాలకు 84 మంది వైద్యులు పోటీపడ్డారు. సుదీర్ఘ 20 ఏళ్ల విరామం అనంతరం ఈ ఎన్నికలు జరిగాయి.

# వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి




○ గుంటూరు జిల్లా కలెక్టర్ పిలుపు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా వెట్టి చాకిరి వ్యవస్థ (బాండెడ్ లేబర్) నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని, సమష్టి కృషితో సమసమాజం సాధ్యం అవుతుందన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థ ఒక సామాజిక దురాచారమన్నారు.


భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవప్రద జీవనంకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వం వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం ద్వారా ఈ వ్యవస్థను పూర్తిగా నిషేధించిందన్నారు. ఈ చట్టంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం, బాధితులను గుర్తించడం, పునరావాసం కల్పించడంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా బలవంతపు కార్మిక వ్యవస్థ, అప్పుల బానిసత్వం వంటి ఘటనలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజావలి, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఏ. గాయత్రి దేవి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి. వి. నాగ సాయి కుమార్, కార్మిక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల పరిసరాల్లో వినియోగంలో లేని వస్తువులు తొలగించాలి : కమిషనర్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**అన్నక్యాంటీన్ల పరిసరాల్లో వినియోగంలో లేని వస్తువులను తొలగించి, శుభ్రత పాటించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం నల్లచెరువు మెయిన్ రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినియోగించని వస్తువులను తొలగించాలన్నారు.

# ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నాం

○ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జాతీయ హై సెక్యూరిటీ జంతు రోగ నిర్ధారణ సంస్థ (ఎన్ఐహెచ్ఎస్ఏడి ), భోపాల్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశుసంవర్ధక & డెయిరీయింగ్ శాఖ ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు వెల్లడించారు.

నిర్ధారణ వెలువడిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను మోహరించి, ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం కట్టుదిట్టమైన కల్లింగ్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో పశుసంవర్ధక, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో కొనసాగుతోందని చెప్పారు. వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లో కూడా పర్యవేక్షణను బలోపేతం చేసినట్లు తెలిపారు.

చిత్తూరు జిల్లా కర్వేటినగరం మండలంలో పక్షుల అకస్మాత్తు మరణాల సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో పశువైద్య బృందాలు పరిశీలనలు నిర్వహించి, నమూనాలను జాతీయ హై సెక్యూరిటీ జంతు రోగ నిర్ధారణ సంస్థ (ఎన్ఐహెచ్ఎస్ఏడి), భోపాల్కు పంపినట్లు చెప్పారు. సంబంధిత రైతులకు బయోసెక్యూరిటీ, ముందస్తు జాగ్రత్త చర్యలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. ఆదివారం రెండు పొలాల్లో కల్లింగ్ ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించారు.

సోడమ్ మండలం నుంచి ఒకటి, కర్వేటినగరం మండలం నుంచి మరో ఒకటి చొప్పున మొత్తం రెండు అదనపు నమూనాలను పరీక్షల కోసం భోపాల్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా నమూనాల పరీక్షా ఫలితాల కోసం అధికారులు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు కర్వేటినగరం ప్రాంతంలోని పొలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, సిబ్బందికి మరియు రైతులకు వ్యాధి నియంత్రణకు సంబంధించి పాటించాల్సిన ప్రోటోకాల్స్, బయోసెక్యూరిటీ చర్యలపై మార్గనిర్దేశం చేశారని తెలిపారు.

ప్రజలు ఎలాంటి భయం లేదా అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా పక్షులకు మాత్రమే సంబంధించిన వ్యాధి అని, సరైన విధంగా వండిన కోడి మాంసం, గుడ్ల వినియోగం పూర్తిగా సురక్షితమని తెలిపారు. ప్రభుత్వం అన్ని నివారణ, నియంత్రణ చర్యలను కఠినంగా అమలు చేస్తోందని చెప్పారు.

కోడి పెంపకదారులు బయోసెక్యూరిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పక్షుల్లో ఏవైనా అసాధారణ మరణాలు గమనించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించేందుకు పశుపోషకులు, సాధారణ ప్రజలు పశుసంవర్ధక శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు పెట్టొద్దు

○ ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి షేక్ బాజీ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం ఓట్లను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో మతాల మధ్య చీలికలను సృష్టించే విధంగా ఉన్నాయని ఏపీ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ తీవ్రంగా విమర్శించారు. ఓట్ల కోసం హిందువులు వేరు, ముస్లింలు వేరు అంటూ సమాజాన్ని ముక్కలు చేయడం బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి చేసే పని కాదని ఆయన అన్నారు.

మీ ఓట్ల కోసం మతాలను విభజించే ప్రయత్నాలు దేశ ఐక్యతకు ప్రమాదకరమని పేర్కొన్న బాజీ, "భారతదేశం ఒక్కటే, భారతీయులందరూ ఒక్కటే. ఈ భావనతోనే ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అలాంటి సమయంలో ఒక ముఖ్యమంత్రిగా బాధ్యత మరిచి మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడడం సరికాదు" అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతాల మధ్య అగాధం పెంచే వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరం" అని అన్నారు.

ముస్లింల ఓట్ల కోసం చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రంగా సమాజ విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయని, వాటిని బీజేపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు షేక్ బాజీ స్పష్టం చేశారు.

దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం ఆలోచించే ఏ నాయకుడూ ఈ విధంగా మాట్లాడరని, స్వార్థ రాజకీయ నాయకులే ఇలాంటి మాటలు మాట్లాడతారని ఆయన వ్యాఖ్యానించారు.

భారతదేశ భవిష్యత్తు అన్ని వర్గాల ప్రజల మీద ఆధారపడి ఉందని, కేవలం ఏ ఒక్క వర్గం మీద కాదని పేర్కొన్న షేక్ బాజీ, ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మత రాజకీయాలను పక్కన పెట్టి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగించాలని ఆయన కోరారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను విభజించే ప్రయత్నాలు మానుకోవాలని, సమాజ ఐక్యతను కాపాడే విధంగా నాయకులు వ్యవహరించాలని షేక్ బాజీ హితవు పలికారు.

# అంబటికి బెయిల్ మంజూరు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):**చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరైంది. స్పెషల్ మొబైల్ కోర్టు అంబటికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కటస్టడీ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

కాగా పీటీ వారెంట్ కేసులో అంబటి రాంబాబు రిమాండ్‌లోనే ఉండనున్నారు.

# అరుణాచలంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేక పూజలు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అరుణాచలంలో పర్యటించి, పంచభూత లింగాలలో ఒకటైన అగ్ని లింగంగా ప్రసిద్ధి చెందిన అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 200 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సే తమ ప్రధాన లక్ష్యమని, దానికి దైవానుగ్రహం కావాలని అన్నారు.

అనంతరం ఆయన రమణ మహర్షి ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి ఆశ్రమ ట్రస్టీతో భేటీ అయ్యారు. ఆశ్రమం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుంచి అరుణాచలం వచ్చి నివసిస్తున్న సాధ్వి మాధవిని కూడా మాధవ్ కలిశారు. ఆమె రచించిన వివిధ ధార్మిక గ్రంథాల గురించి అడిగి తెలుసుకున్న ఆయన, ముఖ్యంగా శైవ క్షేత్రాల విశిష్టతపై ఆమె చేసిన పరిశోధనలు, రచనలపై ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆధ్యాత్మిక విలువలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో మేఘాలయ ఎన్‌హెచ్‌ఎం బృందం పర్యటన



○ ఎనీమియా ముక్త్ భారత్ అమలు తీరుపై పరిశీలన

**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్):**

ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమం కింద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అవలంబిస్తున్న విధానాలను మేఘాలయ జాతీయ ఆరోగ్య మిషన్ అధికారుల బృందం సమీక్షిస్తోంది. ఎ నీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా ఉంది. మేఘాలయ ఎన్. హెచ్ ఎం. సీనియర్ అధికారులు డాక్టర్ నోవెరినా మరక్, బాదోందర్ షిల్లా, ఇతరులు సోమవారం మంగళగిరిలో నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మంగళవారం అంగన్వాడీ, పీ హెచ్ సి లను అధికారుల బృందం సందర్శించనుంది.

**ప్రోగ్రాం ఆఫీసర్లతో భేటీ :** మేఘాలయ అధికారుల బృందం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు పథకాల అమలు పర్యవేక్షణ అధికారుల (ఎన్ హెచ్ ఎం)తో ప్రత్యేకంగా సమావేశమై వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎ నీమియా కింద గర్భిణులు, బాలింతలు, బాలికలు, విద్యార్థుల్లోని రక్త హీనత తగ్గించేందుకు అందచేస్తున్న సిరప్, మాత్రల పంపిణీ, ఇతర చర్యల గురించి అధికారుల బృందం ఆసక్తిగా అడిగి తెలుసుకుంది.

# తెలుగు నాటకం.. అంతర్జాతీయ స్థాయికి సాటి

○ తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

○ ఘనంగా భారత్ రంగ్ మహోత్సవ్ నాలుగో రోజు వేడుకలు

○ ఏపీలో ఎన్ఎస్‌డీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు





**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా మరియు 'వేదిక' సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ రంగ్ మహోత్సవ్ - అంతర్జాతీయ నాటకోత్సవాలు నాలుగో రోజు అత్యంత వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ ముత్తవరపు భార్గవి చౌదరి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. తెలుగు నాటకం అంతర్జాతీయ స్థాయికి సాటి అని నిరూపించే స్థాయిలో భారత్ రంగ్ మహోత్సవ్ కొనసాగుతోందని ప్రశంసించారు. ఉత్సవాల్లో ప్రదర్శించిన పోలాండ్ నాటకాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అందులోని పప్పెట్రీ, సాంకేతికతను మన ప్రాచీన పద్య విద్యతో పోల్చి వివరించారు.

తెలుగు నాటకాల్లో పప్పెట్రీ, మిమిక్రీ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో మన కళాకారులు అంతర్జాతీయ స్థాయిలో ముందంజలో ఉన్నారని అన్నారు. విదేశీ నటుల డైలాగ్ డెలివరీ చూస్తుంటే మహానటుడు ఎస్.వి. రంగారావు గుర్తుకు వచ్చారని కొనియాడారు. ఆధునిక ఆంగ్ల నాటకాలకు తెలుగు నాటక రంగం ఏమాత్రం తీసిపోదని స్పష్టం చేశారు.

**అమరావతిలో 'అమరజీవి' స్మృతి :** మార్చి 16న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని గోపాలకృష్ణ తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ సహకారంతో అక్కడ టూరిజం స్పాట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అదే రోజు 'అమరజీవి' నాటకాన్ని ప్రదర్శించి, ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.

**కళాకారులకు అండగా ప్రభుత్వం :** ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. గతంలో సినిమా, టీవీలకే పరిమితమైన 'నంది' అవార్డులను నాటక రంగానికి కూడా విస్తరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుర్తుచేశారు. సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో, ఇంతటి భారీ అంతర్జాతీయ నాటకోత్సవాలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం అభినందనీయమన్నారు. దీనికి వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు చేసిన కృషిని కొనియాడారు.

**ఎన్ఎస్‌డీ కేంద్రానికి స్థల కేటాయింపు :** రాష్ట్రంలో ఎన్ఎస్‌డీ చాప్టర్ లేకపోవడం ఒక లోటుగా భావిస్తున్నామని, దాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి ఎన్ఎస్‌డీ శాశ్వత కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థల కేటాయింపుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాటక పరిషత్తులకు పుట్టినిల్లు చిలకలూరిపేట అని గర్వంగా పేర్కొన్నారు. భవన నిర్మాణ బాధ్యతను సురేష్‌బాబు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

**సీనియర్ కళాకారులకు సన్మానం :** ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా నాటక రంగానికి సేవలందిస్తున్న సుబ్బరాయశర్మ, బుద్ధాల వెంకట్రావు, వి. పురుషోత్తమం, దేవేంద్రలను ఘనంగా సత్కరించారు. అనంతరం వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎస్‌డీలో మూడేళ్ల డిగ్రీ కోర్సు ప్రారంభానికి అనుమతులు లభించాయని, రాష్ట్రంలో ఎన్ఎస్‌డీ శాశ్వత కేంద్రం ఏర్పాటుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

# మహిళా శక్తికి నూతన ఉత్సాహం - బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గం ఖరారు!

○ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. నిషిధ రాజు ఉత్తర్వులు

○ కీలక పదవుల్లో వివిధ జిల్లాల నేతలకు అవకాశం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఎం. నిషిధ రాజు ప్రకటించారు. సోమవారం ఆమె ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తూ, ఈ నియామకాలు ఫిబ్రవరి 8 నుంచి తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన క్రియాశీల మహిళా నాయకురాళ్లకు ఈ కమిటీలో సముచిత ప్రాధాన్యం కల్పించామని ఆమె పేర్కొన్నారు. పార్టీ బలోపేతం దిశగా నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

**ఏడుగురు ఉపాధ్యక్షులు:** మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కరణం సుభాషిణి (నెల్లూరు), పాక రాణి నాగ మల్లిక (విజయనగరం), టి. విజయవాణి (తూర్పు గోదావరి), లలిత వర్రె (విశాఖపట్నం), పాలడుగు సుభాషిణి (ఎన్టీఆర్--విజయవాడ), పద్మ వర్మ అల్లూరి (పశ్చిమ గోదావరి), జిల్లెళ్లముడి రమాదేవి (ప్రకాశం)లను నియమించినట్లు ప్రకటించారు.

**ప్రధాన కార్యదర్శులు:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నద్ది నాగమల్లేశ్వరి యాదవ్ (గుంటూరు), రోహిణి వత్సవాయి (విశాఖపట్నం), పెదబల్లి సుష్మ (కడప) బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

**కార్యదర్శులుగా ఏడుగురు:** రాష్ట్ర కార్యదర్శులుగా కె. సత్యనారాయణమ్మ (అల్లూరి సీతారామరాజు జిల్లా), కోటి సుధ (సత్యసాయి జిల్లా), స్వాతి బత్తిని (నంద్యాల), చాగంటి హరిపావని (గుంటూరు), లక్ష్మి చిగురుపాటి (ఎన్టీఆర్--విజయవాడ), కానూరి శేషు మాధవి (కృష్ణ), బెల్లంకొండ విజయలక్ష్మి (ప్రకాశం)లను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

**ఇతర కీలక నియామకాలు:** కోశాధికారిగా ఆర్. దేవిక చౌదరి (తిరుపతి), కార్యాలయ కార్యదర్శిగా కంభంపాటి మాధవి (కృష్ణ), సోషల్ మీడియా కన్వీనర్‌గా శిరీష కిరణ్ (ఎన్టీఆర్--విజయవాడ)లను నియమించినట్లు తెలిపారు.

**జోనల్ ఇన్చార్జీలు:** రాయలసీమ జోన్‌కు వై. చంద్రకళ రాయల్‌ను, ఉత్తరాంధ్రకు మండల సంతోషి శుభ లక్ష్మిని, గోదావరి జోన్‌కు పిడికిటి శ్రీదేవిని, కోస్తా ఆంధ్ర జోన్‌కు పరుచూరు వెంకట శివ లక్ష్మిని జోనల్ ఇన్చార్జీలుగా నియమించినట్లు వెల్లడించారు.

నూతన కార్యవర్గం పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేలా పనిచేయాలని అధ్యక్షురాలు నిషిధ రాజు ఆకాంక్షించారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467